


EVENING EDITION
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
మంగళవారం
06-05-2025
పేజీలు: 02

## ఐపీఎల్‌లో నేడు



ముంబై VS గుజరాత్
ముంబై,
రాత్రి:7.30

స్టార్ స్పోర్ట్స్,
జియో హాట్‌స్టార్‌లో..

# విజయవాడ నుంచి విశాఖకు వెళ్లడం ఇక ఈజీ


విశాఖపట్టణాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో విజయవాడ, విశాఖ మధ్య రాకపోకలు ఎక్కువగా సాగుతాయి. కానీ, దూరం ఎక్కువగా ఉండటం వల్ల రోడ్డు మార్గంలో వెళ్లాలంటే చాలా సమయం పడుతోంది. విశాఖ నుంచి నేరుగా విమాన సేవలు అందుబాటులో లేకపోవటంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ నుంచి విశాఖపట్టణానికి నూతన విమాన సేవలు అందించేందుకు కేంద్రం పౌర విమానయాన శాఖ ఏర్పాట్లు చేస్తోంది. విజయవాడ నుంచి విశాఖకు వెళ్లాలంటే.. చెన్నై నుంచి వచ్చే ఒకే విమానం అందుబాటులో ఉంది. కానీ, అందులో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో చాలా మంది హైదరాబాద్‌కు వెళ్లి, అక్కడి నుంచి విశాఖకు చేరుకుంటున్నారు. ఇక నుంచి నేరుగా విశాఖపట్టణానికి వెళ్లేలా విమాన సర్వీసు అందుబాటులోకి రావడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జూన్ 1వ తేదీ నుంచి విజయవాడ నుంచి విశాఖకు నూతన విమాన సర్వీసును ప్రారంభించనున్నట్టు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు సోమవారం నాడు ప్రకటించారు. ఇండిగో సంస్థ ఆధ్వర్యంలో నడిచే ఈ విమానం ఉదయం 7గంటల 15 నిమిషాలకు విజయవాడలో బయలుదేరి, 8 గంటల 25 నిమిషాలకు విశాఖపట్టణం చేరుకుంటుందని తెలిపారు. తిరిగి



ఉదయం 8 గంట 45 నిమిషాలు విశాఖపట్టణ నుంచి బయలుదేరి 9 గంటల 45 నిమిషాలకు విజయవాడకు చేరుకుంటుంది.

## ఐపీఎల్ పాయింట్ల పట్టిక

| టీమ్ | మ్యాచ్‌లు | విన్ | లాస్ | పాయింట్స్ |
|---|---|---|---|---|
| ఆర్సీబీ | 11 | 8 | 3 | 16 |
| ముంబై | 11 | 7 | 4 | 14 |
| పంజాబ్ | 11 | 7 | 3 | 15 |
| గుజరాత్ | 10 | 7 | 3 | 14 |
| ఢిల్లీ | 11 | 6 | 4 | 13 |
| కొల్‌కత్తా | 11 | 5 | 5 | 11 |
| లక్నో | 10 | 5 | 5 | 10 |
| సన్‌రైజర్స్ | 11 | 3 | 7 | 7 |
| రాజస్థాన్ | 11 | 3 | 8 | 6 |
| చెన్నై | 11 | 2 | 9 | 4 |



ఆరెంజ్ క్యాప్
505
ఐపీఎల్
అత్యధిక రన్స్



పర్పుల్ క్యాప్
19
ఐపీఎల్
అత్యధిక వికెట్స్

# అందుకే కెప్టెన్సీ వదిలేశా..
# కోహ్లీ సంచలన వ్యాఖ్యలు

టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ ప్రస్తావన వస్తే ముందుగా బ్యాటింగే గుర్తుకొస్తుంది. టన్నుల కొద్దీ పరుగులు, లెక్కలు మించి సెంచరీలు, రికార్డుల మీద రికార్డులతో తోపు బ్యాటర్‌గా ఎదురులేని పాపులారిటీ సాధించాడు విరాట్. అయితే అతడి కెప్టెన్సీకి కూడా హ్యూజ్ ఫ్యాన్‌బేస్ ఉంది. దూకుడుకు పర్ఫెక్ట్ ప్లానింగ్, ఎగ్జిక్యూషన్‌ను కలగలిపి కోహ్లీ టీమ్‌ను ముందుండి నడిపించే తీరు అద్భుతమనే చెప్పాలి. అయితే అటు భారత జట్టుతో పాటు ఇటు ఐపీఎల్‌లో ఆర్సీబీ కెప్టెన్సీకి కూడా అతడు దూరంగా ఉంటున్నాడు. తాజాగా దీనిపై అతడు సంచలన వ్యాఖ్యలు చేశాడు. బెంగళూరు జట్టు సారథ్య బాధ్యతల నుంచి తాను తప్పుకోవడానికి గల కారణాలను అతడు పంచుకున్నాడు. అవేంటో ఇప్పుడు చూద్దాం..

**తట్టుకోలేకే..**

ఐపీఎల్-2016 నుంచి ఐపీఎల్-2019 వరకు మూడు సీజన్ల పాటు తనపై తీవ్రంగా ఒత్తిడి ఉండేదన్నాడు కోహ్లీ. ఆ మూడేళ్లు ఆర్సీబీకి బ్యాటర్‌గా, కెప్టెన్‌గా వ్యవహరించానని.. అయితే ప్రతి మ్యాచ్‌లోనూ తప్పక రాణించాలనే ప్రెజర్ తనపై ఉండేదన్నాడు కింగ్. ఎవ్రీ గేమ్‌లో బ్యాటర్‌గా సక్సెస్ అవడంతో పాటు సారథిగానూ తనపై అంచనాలు పెరిగిపోయాయని చెప్పాడు. అటు టీమిండియాతో పాటు ఇటు బెంగళూరు టీమ్ విషయంలోనూ ఎక్స్‌పెక్టేషన్స్, ప్రెజర్ ఎక్కువవడంతో కెప్టెన్సీకి దూరంగా ఉంటున్నానని అతడు రివీల్ చేశాడు.

**24 గంటలు అదే ఆలోచన..**

బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్సీలోనూ సక్సెస్ అవ్వాలనే అంచనాలతో తాను తీవ్రంగా సతమతం అయ్యానని కోహ్లీ వాపోయాడు. 24 గంటలు ఇదే ఆలోచనతో ఉండేవాడ్ని అని.. దీన్ని సరిగ్గా డీల్ చేయలేకపోయానని వ్యాఖ్యానించాడు. అందుకే ఆర్సీబీ కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పేశానని క్లారిటీ ఇచ్చాడు. బ్యాటర్‌గా రాణించడం,



హ్యాపీగా ఉండటం, నెక్స్ట్ ఏం జరుగుతుందోననే టెన్షన్స్ లేకుండా ఉండటం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపాడు కింగ్. గేమ్‌లో ఎక్కువ రోజులు కొనసాగడానికి ఈ డెసిషన్ తీసుకోక తప్పలేదని పేర్కొన్నాడు. విజయాలు, ట్రోఫీల కంటే ప్రజల ఆదరాభిమానాలే తనకు ముఖ్యమని కోహ్లీ స్పష్టం చేశాడు.

# జగన్ కోటలో మహానాడు



కడప గడపలో ఈనెల 27, 28, 29న నిర్వహించే మహానాడును నభూతో నభవిష్యత్ నిర్వహించేందుకు టీడీపీ పక్కా ప్లాన్ చేస్తోంది. సోమవారం జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి కడప జిల్లాలో వైసీపీకి చావు దెబ్బ కొట్టింది. మిత్రపక్షాలతో కలిసి మట్టికరి పించింది. ఇది రాష్ట్రంలోనే సంచలనమైంది. ఇక జగన్ కోటలో మహానాడును కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా మొదలయ్యాయి. జగన్ సొంత గడ్డ కడపలోనే మహానాడును భారీ సక్సెస్ చేసి టీడీపీ తన పూర్వవైభవం కోసం అడుగులు వేస్తోంది. స్టేట్‌లో ఇతర జిల్లాల్లో ఇప్పటి దాకా నిర్వహించిన మహానాడు ఒక ఎత్తు అయితే, ఈసారి కడపలో నిర్వహించనున్న మహానాడు మరో ఎత్తు కానుంది. అందుకే మహానాడును భారీ సక్సెస్ చేసేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారాలోకేశ్ కార్యక్రమానికి నాలుగురో జుల ముందే కడపలో మకాం వేసి దగ్గరుండి ఏర్పాట్లు, ఇతరత్రా పర్యవేక్షించనున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి.


**ప్రతిష్టాత్మకంగా మహానాడు..**

ఉమ్మడి కడప జిల్లాలో టీడీపీ ఆవిర్భావం నుంచి 2004 ముందు వరకు టీడీపీ ఎమ్మెల్యేలే గెలుస్తూ వచ్చేవారు. బద్వేలు, జమ్మలమడుగు, కడప, రైల్వేకోడూరు ఇలా కొన్ని నియోజకవర్గాలు కంచుకోటలా ఉండేవి. రాజశేఖర్ రెడ్డి సీఎం అయిన తరువాత పరిస్థితి మారిపోయింది. ఆ తరువాత 2024 ఎన్నికల్లో పార్టీ పుంజుకుంది. ఉమ్మడి జిల్లాలో ఏడు స్థానాలు కూటమికి వచ్చాయి. సొంత జిల్లాలో వైసీపీ చతికిలబడడం ఆ పార్టీ ఊహించలేకపోయింది. ఆ షాక్ నుంచి కోలుకోక మునుపే మళ్లీ మహానాడును కడపలో నిర్వహించి సీమ అభివృద్ధితో పాటు జిల్లా అభివృద్ధికి ప్రత్యేక రోడ్ మ్యాప్ గీసి అటు పరిశ్రమలు, ఇటు వ్యవసాయరంగంపై పూర్తి స్పష్టత ఇవ్వనున్నారు. కడపకు వచ్చే భారీ ప్రాజెక్టులను సస్పెన్స్‌లో ఉంచారు. మహానాడు వేదికగా ఆ వివరాలను సీఎం చంద్రబాబు వెల్లడిస్తారని చెబుతున్నారు. వైజాగ్, చెన్నై పారిశ్రామిక కారిడార్లో భాగంగా కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేయనున్నారు.



# నిర్మాతగా నా లక్ష్యమదే!

అగ్ర కథానాయిక సమంత నిర్మాతగా మారిన విషయం తెలిసిందే. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై ఆమె నిర్మించిన తొలి చిత్రం 'శుభం' ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రవీణ్ కండ్రేగుల దర్శకుడు. హర్షిత్ రెడ్డి, శ్రియా, శ్రావణి, షాలినీ, చరణ్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఆదివారం విశాఖపట్నంలో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ 'నూతన నటీనటులను ప్రోత్సహి స్తూ కొత్త కథల్ని పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ బ్యానర్‌ను స్థాపించాను. వైజాగ్‌తో నాకు ఎంతో అనుబంధం ఉంది. ఇక్కడ చేసిన ప్రతీ సినిమా హిట్ అయింది. సమంత వల్లే ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చిందని దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెలిపారు. బుల్లితెరలో వచ్చే సీరియల్స్‌ని అందరూ తక్కువ చేసి మాట్లాడుతుంటారని, కానీ వాటిపై తనకు చాలా గౌరవం ఉందని, అదే పాయింట్‌ను ఈ సినిమాలో హారర్ ఫార్మెట్‌లో చూపించామని రచయిత వసంత్ మరిగంటి పేర్కొన్నారు.



# '#సింగిల్' రన్ టైమ్ లాక్

కార్తీక్ రాజు దర్శకత్వంలో టాలీవుడ్ నటుడు శ్రీవిష్ణు తన రాబోయే చిత్రం '#సింగిల్' తో ప్రేక్షకులని అలరించటానికి సిద్ధంగా ఉన్నారు. కేతిక శర్మ మరియు ఇవానా ఈ సినిమాలో మహిళా ప్రధాన పాత్రలో నటిస్తుండగా, వెన్నెలా కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్ మూవీ పై భారీ హైప్ ని క్రియేట్ చేసింది. ఈ సినిమాని మేకర్స్ భారీగా ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా ఇప్పుడు లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, ఈ చిత్రం 2 గంటల 5 నిమిషాల రన్ టైమ్ ని కలిగి ఉన్నట్లు సమాచారం. అల్లు అరవింద్ ఈ ప్రాజెక్టును సమ్పర్పిస్తున్నారు, విశాల్ చంద్రశేఖర్ సంగీతాన్ని కంపోజ్ చేశారు. సాంకేతిక సిబ్బందిలో సినిమాటోగ్రాఫర్‌గా ఆర్ వెల్రాజ్, ఎడిటర్‌గా ప్రవీణ్ కెఎల్, ఆర్ట్ డైరెక్టర్‌గా చంద్రిక ఉన్నారు. ప్రతిష్టాత్మక ప్రొడక్షన్ హౌస్ గీతా ఆర్ట్స్ ఈ సినిమాని నిర్మిస్తుంది. కల్యా చిత్రాల సహకారంతో నిర్మించిన '#సింగల్' మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కోసం సన్నద్ధమవుతోంది.

# పంజాబ్‌లో భారీ ఉగ్రకుట్ర భగ్నం

పెహల్‌గామ్ ఉగ్రదాడితో కేంద్రం అప్రమత్తమైంది. ఆ దాడి తర్వాత దేశంలోని పలు ప్రాంతాల్లో మరిన్ని ఉగ్రకుట్రలు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు వస్తున్నాయి. ఈ హెచ్చరికలతో అప్రమత్తమైన భద్రతా బలగాలు, పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో పంజాబ్‌లో భారీ ఉగ్రకుట్రను భగ్నం చేశాయి. పంజాబ్‌లోని షహీద్ భగత్ సింగ్ నగర్ జిల్లాలో అటవీ ప్రాంతం సమీపంలో ఉగ్ర కదలికలు ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం అందింది. దీంతో ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో భారీ ఉగ్రకుట్రను పోలీసులు భగ్నం చేశాయి. భారీగా మందుగుండు సామగ్రి, ఉగ్రవాద వైర్‌లెస్ కమ్యూనికేషన్ హార్డ్‌వేర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో స్లీపర్ సెల్‌లను పునరుద్ధరించడానికి పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుగల క్రాస్-బోర్డర్ టెర్రర్ నెట్‌వర్క్‌ల ప్రయత్నాన్ని భగ్నం చేసినట్లు అధికారులు మంగళవారం తెలిపారు.





# ప్రధాని నరేంద్ర మోదీతో రాహుల్ గాంధీ భేటీ

ప్రధానమంత్రి కార్యాలయానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. సోమవారం సాయంత్రం వెళ్లారు. కేంద్ర దర్యాప్తు సంస్థ - సీబీఐ డైరెక్టర్ పదవీ కాలం పూర్తి కానున్న నేపథ్యంలో కొత్త డైరెక్టర్ ఎంపిక కోసం ఈ భేటీ నిర్వహించారు. సీబీఐ డైరెక్టర్ ఎంపిక ప్యానెల్‌లో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉంటారు. ఈ నేపథ్యంలోనే సీబీఐ డైరెక్టర్ ఎంపిక కోసం ప్రధాని మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా హాజరయ్యారు. ప్రస్తుతం సీబీఐ డైరెక్టర్‌గా ఉన్న ప్రవీణ్ సూద్ పదవీ కాలం ఈనెల 25వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలోనే సీబీఐ కొత్త చీఫ్ ఎంపికపై వీరు ముగ్గురూ చర్చించినట్లు సమాచారం. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల నియామక కమిటీలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ సిఫారసు మేరకు కేంద్ర ప్రభుత్వం కొత్త సీబీఐ డైరెక్టర్ నియామకాన్ని చేపడుతుంది. ఈ ప్యానెల్ రెండేళ్ల పదవీ కాలానికి సీబీఐ చీఫ్‌ను ఎంపిక చేస్తుంది. అయితే ఈ పదవీ కాలాన్ని 5 ఏళ్ల వరకు పొడిగించే అవకాశం ఉంటుంది. 1986 బ్యాచ్ ఐపీఎస్ అయిన ప్రవీణ్ సూద్.. కర్ణాటక కేడర్‌కు చెందిన వ్యక్తి. 2023 మేలో ఆయన సీబీఐ డైరెక్టర్ పదవిలోకి వచ్చారు. ప్రవీణ్ సూద్ కంటే ముందు ఆ స్థానంలో సుబోధ్ కుమార్ జైస్వాల్.. సీబీఐ డైరెక్టర్‌గా పనిచేశారు.



పాక్‌తో ఉద్రిక్తతల వేళ.. ప్రధాని మోదీతో

## జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ భేటీ

పెహల్‌గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ దాడితో దేశం మొత్తం ఆగ్రహంతో ఊగిపోతోంది. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై భారత్ ఎలాంటి ప్రతీకార చర్య చేపడుతుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ క్రమంలో ఇవాళ ఢిల్లీలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసంలో కీలక భేటీ జరుగుతోంది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ మోదీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పెహల్‌గామ్ ఉగ్రదాడి, సరిహద్దుల్లో ఉద్రిక్తతలపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని వరుసగా భేటీ అవుతున్న విషయం తెలిసిందే. ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీతో న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఇక నిన్న మోదీతో రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ సమావేశమయ్యారు. గత నెల 26న జరిగిన రక్షణ సంబంధిత ఉన్నత స్థాయి సమావేశంలో పాక్‌పై చర్యలు తీసుకొనే విషయంలో సాయుధ బలగాలకు మోదీ పూర్తి స్వేచ్ఛనిచ్చారు. మరోవైపు రక్షణ సన్నాహకాల్లో భాగంగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డ్ తన ఉద్యోగులందరికీ సెలవులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.




పాకిస్థాన్ ఖరీఫ్ సీజన్‌కు

## 21 శాతం నీటి కొరత

పాకిస్థాన్‌కు నీటి కష్టాలు మొదలయ్యాయి. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేస్తూ భారత్ కఠిన నిర్ణయం తీసుకున్నది. ఆ నిర్ణయం ప్రకారం చీనాబ్ నదిపై నీటి ప్రవాహాన్ని అడ్డుకున్నది. దీంతో ఈసారి పాకిస్థాన్ ఖరీఫ్ సీజన్‌కు తీవ్ర నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నది. ఒక్కసారిగా నీటిని ఆపేయడంతో.. పాకిస్థాన్ ఖరీఫ్ సీజన్ పంట దెబ్బతీనే అవకాశం ఉన్నట్లు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నది. సుమారు 21 శాతం నీటి కొరత ఏర్పడుతుందని పాకిస్థాన్‌లోని ఇండస్ రివర్ సిస్టమ్ అథారిటీ పేర్కొన్నది. పెహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత 1960లో కుదిరిన సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ సస్పెండ్ చేసింది. చీనాబ్ నదిపై ఉన్న సలాల్, బాగ్లిహర్ డ్యామ్‌ల గేట్లను ఇండియా మూసివేసింది. దీంతో నదీ ప్రవాహంలో నీటి స్థాయి దారుణంగా పడిపోయింది. దీని వల్ల పాకిస్థాన్‌పై తీవ్ర ప్రభావం పడనున్నది.

ఉగ్రవాద దాడి అంశంలో పాకిస్థాన్‌కు గుణపాఠం నేర్పాలన్న ఉద్దేశంతో నీటిని అడ్డుకుంటున్న విషయం తెలిసిందే. సలాల్ , బాగ్లిహర్ డ్యామ్‌ల మూసివేత తరహాలోనే కిషణ్‌గంగ డ్యామ్ గేట్లను కూడా మూసివేయాలని చూస్తున్నది. పాకిస్థాన్‌లోని సియాల్‌కోట్ ప్రాంతం వద్ద చీనాబ్ నది ఎంట్రీ అవుతుంది. అయితే మరలా హెడ్‌వర్క్స్ డ్యామ్ వద్ద నీటి స్థాయి పడిపోయింది. ఆదివారం 35వేల క్యూసెక్కులు ఉన్న నీరు.. సోమవారం 3100 క్యూసెక్కులకు దిగజారింది. పాకిస్థాన్ అధికారుల ప్రకారం.. ఆ దేశ వ్యవసాయంలో చీనాబ్ నది చాలా కీలకమైంది. ఎందుకంటే ఎక్కువ కెనాల్స్ ఆ నదిపై ఉన్నాయి. యూసీసీ, బీఆర్బీ కెనాల్స్ ఆ నదిపై ఉన్నట్లు చెబుతున్నారు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్సులో ఉన్న వ్యవసాయ భూములకు ఈ కెనాల్స్ నీటినే వాడుతారు.

## మెటా ఏఐ యాప్ వచ్చేసింది




ప్రస్తుతం ఏ నోట విన్నా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాటే. ఏఐ వినియోగం రోజురోజుకూ విపరీతంగా పెరుగుతోంది. ఈ తరుణంలో ఓపెన్‌ఏఐ సంస్థ చాట్‌జీపీటీ చాట్‌బాట్ వంటివి సంచలనాలు సృష్టిస్తుంటే.. మెటా కూడా ఎక్కడా తగ్గకుండా.. తన సేవల్ని మరింత మెరుగుపరుస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా మెటా ఏఐ యాప్‌ను లాంచ్ చేసింది. ప్రత్యేక ఫీచర్లతో ఈ అప్లికేషన్‌ను తీసుకొచ్చింది. చాట్ జీపీటీకి యూజర్ బేస్ పెరిగిన నేపథ్యంలో అనేక ఏఐలు పోటీగా మార్కెట్లోకి వస్తున్నాయి. ఇదే సమయంలో మెటా నుంచి కూడా తాజాగా కొత్త ఏఐ యాప్ వెలుగులోకి వచ్చేసింది. అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కలగిన ఈ యాప్, చాట్‌బాట్ రంగంలో చాట్ జీపీటీకి గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధమైంది. యూజర్ల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఈ యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ ప్లాట్‌ఫాంపై ఉచితంగా అందుబాటులో ఉంది. దీని ఇంటర్‌ఫేస్ ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా, దీని రెస్పాన్స్ మరింత సహజంగా, మనిషిలా అనిపించేలా రూపొందించారు. కేవలం ప్రశ్నలకు సమాధానం ఇవ్వడమే కాకుండా చాట్, రచనలు, హ్యూమర్, సహాయక సమాచారం ఇలా అనేక రంగాల గురించి అద్భుతంగా సమాచారం అందిస్తుంది.

## ఫ్యామిలీస్‌తో ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ , స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో క్రేజీ ప్రాజెక్ట్ రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ మూవీ డ్రాగన్ అనే టైటిల్‌తో ప్రచారంలో ఉంది. ఇప్పటి వరకు ప్రశాంత్ నీల్ తీసిన సినిమాలు బాక్సాఫీస్‌ని షేక్ చేయడం మనం చూశాం. చివరిగా సలార్‌తో బిగ్గెస్ట్ హిట్ కొట్టిన ప్రశాంత్ నీల్ ఇప్పుడు ఎన్టీఆర్‌తో క్రేజీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ మూవీ బాక్సాఫీస్‌ని షేక్ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. ఇటీవలే ఎన్టీఆర్ షూటింగ్ లో జాయిన్ అయినట్టు తెలుస్తుండగా, ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఎన్టీఆర్ ఫ్యాన్స్ మాస్ పల్స్‌కు తగ్గట్టుగా భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు తెలుస్తుంది. కర్ణాటకలో ఎన్టీఆర్‌పై కీలక యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కాస్త గ్యాప్ దొరికిన కూడా ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ఫ్యామిలీ సరదాగా ఎంజాయ్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలని ప్రశాంత్ నీల్ తన ఇన్ స్టా అకౌంట్‌లో షేర్ చేయగా వైరల్ అవుతున్నాయి. 'డ్రాగన్ మూవీ షూటింగ్ బ్రేక్ టైంలో వీరు సందడి చేసినట్టు తెలుస్తుంది. ఎన్టీఆర్, నీల్ వారి ఫ్యామిలీస్‌తో ఉన్న ఫోటోలను చూసి ఫ్యాన్స్, నెటిజన్లు ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఎప్పుడు సరదాగా ఉండే ఎన్టీఆర్ ఏదో జోక్ వేసినట్టు తెలుస్తుంది.



లైట్‌వెయిట్ స్మార్ట్‌ఫోన్లు 2025లో ట్రెండ్ సెట్ చేస్తున్న

## టాప్ 3 మోడల్స్ ప్రత్యేకతలు

xస్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో లైట్‌వెయిట్ ఫోన్లు ఇప్పుడు హాట్ ట్రెండ్‌గా మారాయి. సౌకర్యవంతమైన డిజైన్, శక్తివంతమైన ఫీచర్లు, ఆకర్షణీయమైన లుక్‌తో ఈ ఫోన్లు యూజర్లను ఆకట్టుకుంటున్నాయి. 2025లో మార్కెట్‌ను శాసిస్తున్న మూడు అద్భుతమైన లైట్‌వెయిట్ స్మార్ట్‌ఫోన్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. CMF Phone 2 Pro
బరువు: 180-190 గ్రాములు
ప్రత్యేకతలు:
డిజైన్: కస్టమైజ్ చేయగల బ్యాక్ కవర్, ఆరెంజ్, వైట్ కలర్ ఆప్షన్లు.
డిస్‌ప్లే: 6.5-అంగుళాల AMOLED, 120Hz రిఫ్రెష్ రేట్.
కెమెరా: 64MP + 12MP + 5MP ట్రిపుల్ రియర్, 32MP ఫ్రంట్ కెమెరా.
బ్యాటరీ: 5000mAh, 25W ఫాస్ట్ ఛార్జింగ్.
ధర: రూ.22,000 - రూ.30,000 (అంచనా).
ఎందుకు ఎంచుకోవాలి?: బడ్జెట్-ఫ్రెండ్లీగా ఉంటూ హై-ఎండ్ ఫీచర్లను అందిస్తుంది. ఫోటోగ్రఫీ ఔత్సాహికులకు ఈ ఫోన్ బెస్ట్ ఛాయిస్.

2. OnePlus Nord CE 5
బరువు: 185 గ్రాములు
ప్రత్యేకతలు:
డిస్‌ప్లే: 6.67-అంగుళాల AMOLED, 120Hz రిఫ్రెష్ రేట్.
కెమెరా: 64MP + 8MP + 2MP ట్రిపుల్ రియర్, 20MP ఫ్రంట్ కెమెరా.
బ్యాటరీ: 5000mAh, 67W ఫాస్ట్ ఛార్జింగ్.
ప్రాసెసర్: శక్తివంతమైన మిడ్-రేంజ్ చిప్‌సెట్.
ధర: రూ.25,000 - రూ.30,000 (అంచనా).
ఎందుకు ఎంచుకోవాలి?: మిడ్-రేంజ్ సెగ్మెంట్‌లో బెంచ్‌మార్క్‌గా నిలుస్తూ, సూపర్-ఫాస్ట్ ఛార్జింగ్, అద్భుతమైన విజువల్స్ అందిస్తుంది.

3. Realme GT 7T
బరువు: 190 గ్రాములు
ప్రత్యేకతలు:
డిస్‌ప్లే: 6.7-అంగుళాల AMOLED, 120Hz రిఫ్రెష్ రేట్.
కెమెరా: హై-క్వాలిటీ ట్రిపుల్ కెమెరా సెటప్.
బ్యాటరీ: 5000mAh, 80W ఫాస్ట్‌ఛార్జింగ్.
ప్రాసెసర్: హై-పెర్ఫార్మెన్స్ చిప్‌సెట్.
ధర: రూ.30,000 - రూ.35,000 (అంచనా).
ఎందుకు ఎంచుకోవాలి?: గేమర్స్, టెక్ ఔత్సాహికులకు రూపొందించిన ఈ ఫోన్ హై-స్పీడ్ పెర్ఫార్మెన్స్, ఆకర్షణీయ డిజైన్‌ను ఆఫర్ చేస్తుంది.

లైట్‌వెయిట్ స్మార్ట్‌ఫోన్లు ఎందుకు ట్రెండ్?
సౌకర్యం: తక్కువ బరువుతో ఎక్కువసేపు ఉపయోగించడం సులభం.
పోర్టబిలిటీ: జేబులో లేదా బ్యాగ్‌లో సులభంగా క్యారీ చేయవచ్చు.
స్టైల్: స్లీక్ డిజైన్ యూజర్లను ఆకర్షిస్తోంది.
పెర్ఫార్మెన్స్: తక్కువ బరువు ఉన్నప్పటికీ హై-ఎండ్ ఫీచర్లు అందిస్తాయి.
2025లో లైట్‌వెయిట్ స్మార్ట్‌ఫోన్లు స్టైల్, పెర్ఫార్మెన్స్, సౌకర్యాన్ని కలిపి అందిస్తున్నాయి. CMF Phone 2 Pro బడ్జెట్-ఫ్రెండ్లీ ఆప్షన్‌గా, OnePlus Nord CE 5 మిడ్-రేంజ్ బెస్ట్ ఛాయిస్‌గా, Realme GT 7T హై-పెర్ఫార్మెన్స్ ఫోన్‌గా నిలుస్తున్నాయి. మీ బడ్జెట్, అవసరాలకు తగ్గట్టు ఈ మూడింటిలో ఒకదాన్ని ఎంచుకోండి, ట్రెండ్‌లో ఉండండి!


## మళ్లీ పెరిగిన బంగారం ధరలు



వారం రోజుల ముందు వరకు బంగారం ధరలు ఆకాశాన్ని అంటాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర లక్ష రూపాయలకు చేరింది. పసిడి ప్రియులకు పెద్ద షాక్ ఇచ్చింది. ఇక, పేద.. మధ్య తరగతి వారి గురించి చెప్పక్కర్లేదు. బంగారం కొనాలనుకునే ఆశల్నే చంపేసుకునే పరిస్థితికి వచ్చారు. అయితే, లక్షకు చేరిన తర్వాత ఊహించని విధంగా బంగారం ధరలు తగ్గుతూ వచ్చాయి. హమ్మయ్యా.. ఇంకా కొంచెం తగ్గితే బంగారం కొనేద్దాం అనుకునేలోపే.. బంగారం బాదుడు మళ్లీ మొదలైంది. గత కొద్దిరోజులనుంచి తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు ఈ రోజు పెరిగాయి.

బంగారం ధరలు ఇలా..

నిన్న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95,730 రూపాయలు.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87,750 రూపాయలు.. 10 గ్రాము 18 క్యారెట్ల బంగారం ధర 71,800 రూపాయలు ఉండింది. ఈ రోజు బంగారం ధర బాగానే పెరిగింది. గ్రాముపై ఒక రూపాయి చొప్పున 10 గ్రాములపై 10 రూపాయలు పెరిగింది. ఈ రోజు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95,740 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87,760 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 71,810 దగ్గర ట్రేడ్ అవుతోంది.



మాతృత్వ సెలవులు

## ఇక 180 రోజులు

మహిళా ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాతృత్వ సెలవుల (మెటర్నిటీ లీవులు)ను మరో 60 రోజులు పెంచడమే కాకుండా, ఇద్దరు పిల్లల వరకే వర్తింపు అనే నిబంధనను కూడా తొలగించింది. ప్రస్తుతం 120 రోజులుగా ఉన్న ఈ సెలవులను 180 రోజులకు పెంచింది. అలాగే ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలను కన్నా కూడా ఈ పెంపుదల వర్తించేలా మాతృత్వ సెలవుల నిబంధనలు సవరించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎక్కువ మంది పిల్లల్ని కనాలంటూ రాష్ట్రంలోని దంపతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ చెబుతున్నారు. ఒక్కరితోనో, ఇద్దరు పిల్లలతోనో సరిపెట్టుకోవద్దు. అంతకంటే ఎక్కువ మంది పిల్లల్ని కనండంటూ ఆయన పదే పదే కోరుతున్నారు. జనాభా తగ్గిపోతే అభివృద్ధి కుంటుబడిపోతుందని వివరిస్తున్నారు.

## హైడ్రా భారీ కూల్చివేతలు..!

గచ్చిబౌలిలో భారీగా కమర్షియల్ షెడ్లు కూల్చివేసిన హైడ్రా అధికారులు. సంధ్య కన్వెన్షన్ సెంటర్ మినీ హాల్‌ను కూల్చివేసిన అధికారులు . అక్రమంగా నిర్మించిన కొన్ని ఫుడ్ కోర్టులను సైతం కూల్చివేసిన హైడ్రా.పోలీసులు ఘటనా స్థలంలో బందోబస్తును ఏర్పాటు చేసి, ఎవరికీ లోపలికి వెళ్లేందుకు అనుమతించలేదు. ఈ కూల్చివేతలు ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఅవుట్ పరిధిలో నిర్వహించబడ్డాయి. సంబంధిత లేఅవుట్‌కు ప్రభుత్వ అనుమతులు లేకుండానే రోడ్లు, పార్కులు వంటి ఉమ్మడి భూములపై ఆక్రమణలు జరిగాయని తెలుస్తోంది. గతంలో వేసిన లేఅవుట్ నామరూపాలు లేకుండా రోడ్లు, పార్కును కలుపుతూ సంధ్యా కన్‌స్ట్రక్షన్ పలు ఆక్రమలు చేపట్టిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైడ్రా అధికారులు అనుమతులు లేని కట్టడాలను తొలగించారు.లేఅవుట్‌ను ఆక్రమించి నిర్మించిన రేకుల ఫెన్సింగ్, జీ ప్లస్ 2గా నిర్మించిన 3 ఐరన్ షడ్‌లను, మినీ హాల్‌తోపాటు వంటగదులు, రెస్ట్ రూమ్‌లను నేలమట్టం చేశారు. ఇంకా పలు నిర్మాణాలను కూల్చివేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

